క్లుప్తంగా

సుబ్బారాయుడిని దర్శించుకున్న భక్తులు



ముదినేపల్లిరూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి ఉదయాన్నే ఆలయానికి చేరుకుని పుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకున్నారు. పాలపొంగళ్ల శాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారు చేసి స్వామికి సమర్పించారు. నాగబంధాల వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. గోకులంలోని గోవులకు మహిళలు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, పాలక వర్గ సభ్యులు పర్యవేక్షించారు.

ఘనంగా ఎన్‌సీసీ డే



గుడివాడ టౌన్: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. దేశ భద్రతకు తమ వంతు పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్న సైనికులు ఎన్‌సీసీ క్యాడెట్లు అన్నారు. ఎన్‌సీసీ ప్రాముఖ్యతను, బాధ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం నలుగురికి సీ సర్టిఫికెట్లు, 34 మందికి బీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్, ఎన్‌సీసీ అధికారి ఎండీ సలీమ్, లైబ్రేరియన్ బీఎస్ఎస్ పద్మజ, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితురాలికి సాయం



పమిడిముక్కల: పెనుమత్స ఎస్సీ కాలనీకి చెందిన కొల్లూరి ప్రేమావతి ఇల్లు ఇటీవల అగ్నిప్రమదంలో దగ్ధమైంది. బాధితురాలికి గ్రామ పెద్ద మొవ్వ రాము రూ.20 వేలు, సర్పంచ్ దండమూడి అచ్చమాంబ రూ.3 వేలు, చెరుకూరి బేబీ సరోజిని రూ.5 వేలు, చింతమనేని రాంబాబు రూ.3 వేలు, దండమూడి పూర్ణగాంధీ రూ.2 వేల వంతున ఆర్థిక సహాయం అందజేశారు. దాతలకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దండమూడి రాజేష్, పాగోలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు వన సమారాధనలు దోహదం



కలిదిండి: వన సమారాధనల వల్ల మనుషుల మధ్య స్నేహ బంధం ఏర్పడుతుందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ అన్నారు. మూలలంక గ్రామంలో శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యాన జరిగిన కార్తిక వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో అన్ని కులాల వారు అభివద్ధి చెందాలన్నారు. మీ అందరి అభిమానం పొందినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జంగం వరలక్ష్మికి ఘన నివాళి



మండవల్లి: మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు జంగం వరలక్ష్మి జ్ఞాపకార్థ కూడికలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆదివారం పాల్గొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకుడు చేబోయిన వీర్రాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, మెండ సురేష్, కానుకొల్లు సర్పంచ్ నాగదాసి థామస్, జంగం రవిబాబు, కె.ప్రభాకర్, జంగం క్రీస్తురాజు, ఎం.శ్యామ్యూల్, బి.ప్రసాదరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

- అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులు
- రాజ్యాంగ పీఠికను చదివిన అతిథులు



పామర్రులో కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నమణి, జ్ఞాపార్టీ నాయకులు

పామర్రు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలేజ్ఞానమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పార్టీనాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానమణి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించడం మన అందరి కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి పార్టీ ఎస్సీ నాయకులు పెయ్యల రాజు, జె.నందిరాజు, మద్దుల సుబ్రమణ్యం, కాకి ప్రవీణ్, జగన్, ఎస్వీ నాంచారయ్య, చిన్నం శ్రీనివాసరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని తహసీల్దార్ కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ సిబ్బందితో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయ ఏవో రమణరావు, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు. నాయకులు మోట్రు ఏసుబాబు, బేతపూడి వెంకటరమణ, గంటా కోటేశ్వరరావు, సాక్షి సాయిబాబు, తాడంకి రాజేష్, గంధపూడి చిన్ని, బేతు రాజా పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిస్టియన్ మైనార్టీ సంఘం నాయకులు ఏలేటి విలియం జోషి, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యేషయ్య, అత్తాటి సాల్మన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మీ కుమారి, సీహెచ్ జోషి, అంజనేయప్రసాద్, దేవి, నయనవరపు శేషుబాబు, చింతా నాని, ఫల్గుణరావు, నారాయణ, మామిళ్ల ఎలీషా, వెంపటి సైమన్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం పెదపూడి-కూచిపూడి ప్రధాన కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మొవ్వ మండల అంబేడ్కర్ యూత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నాయకులు అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నరపు రవి, కొప్పుల రాజేంద్ర, బండి సహదేవుడు, కైలా రామారావు, గోపి సుబ్రమణ్యం, పాగోలు జ్యోతిబసు, వి.రవిబాబు, పాగోలు రమేష్‌బాబు, కాకి రాజశేఖర్, కూరపాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి-పెదపూడి ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సభ్యులు

అంబేడ్కర్ భవన్‌లో..

రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, కార్యదర్శి బొడ్డు విల్సన్, మెండా కిరణ్‌కుమార్, బెజ్జం సువర్ణరాజు, ఎం.జోజిబాబు, దోనె కోటి, కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, కొడమల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పమిడిముక్కల: మండలంలోని లంకపల్లి గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా జరిపారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ వేమూరి రత్నకుమారి, మొవ్వ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొడాలి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, నాయకులు కొణతం శ్రీనివాసరావు, కంభపు రాంబాబు, పక్కాల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు. తాడంకి జిల్లా ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ పటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ చందన

కలిదిండి: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగం మూల స్తంభాలు అని ఎంపీపీ చందన ఉమా మహేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కలిదిండి సర్పంచ్ మసిముక్కల మారుతి ప్రసన్న, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, పార్టీ నాయకులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లిలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. స్థానిక సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మాజీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, మెండా సురేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.యేసోబురాజు, కానుకొల్లు సర్పంచ్ ఎస్.థామస్, పి.అభీష, జి.నాగయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



ముదినేపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సభ్యులు సంఘటితంగా ఉండాలి

ఘనంగా రెడ్డీస్ అసోసియేషన్ కార్తిక వన సమారాధన

పామర్రు: అసోసియేషన్ సభ్యులు సంఘటితంగా ఉండాలని ఏపీ రైతు సలహా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎన్‌ఎం హైస్కూల్‌లో పామర్రు మండల రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. దాతలు డాక్టర్ తమ్మా లలితా గోవర్ధన్‌రెడ్డి, గుజవర్తి శ్రీరామకృష్ణారెడ్డి, తమ్మా వినోద్‌రెడ్డి, కొండా వేణుగోపాల్‌రెడ్డి, బొమ్మారెడ్డి నారాయణరెడ్డి, మావులూరి శ్రీనివాసరెడ్డి, బొమ్మారెడ్డి కరుణాకర్‌రెడ్డిల సౌజన్యంతో ఎంపిక చేసిన 18 మంది విద్యార్థులకు రూ.1.85 లక్షలను ఉపకార వేతనాలుగా అందజేశారు. బొమ్మారెడ్డి గోపాల్‌రెడ్డి, మాలపాటి దేవి పద్మాలక్ష్మి, బొమ్మారెడ్డి బుచ్చిరెడ్డి, జొన్నల సతీష్‌రెడ్డి, బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కోకిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిల సౌజన్యంతో 24 మంది వృద్ధులకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఏడాది పాటు పెన్షన్లను అందజేయటం జరిగిందని అన్నారు. 25 మంది పేద వృద్ధులకు నూతన వస్త్రాలను బహూకరించారు. స్థానిక శ్రీవేణుగోపాల బృందావన భజన అలరించింది. అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశంలో ఆంధ్రాయూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ తమ్మా లలితాగోవర్ధన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ డెప్యూటీ సూపరింటెండెంట్ శివ ప్రసాద్‌రెడ్డి, మెజా ఇంజినీరింగ్ సంస్థ మేనేజర్ కొమ్మారెడ్డి బాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు రవిరెడ్డి, వైద్యులు తమ్మా శ్రీరామ్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి భీమవరపు శ్రీనివాసరెడ్డి, కోశాధికారి దొంతు సుధాకర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు ఎం.కిరణ్‌రెడ్డి, కొల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందుతున్న విద్యార్థులతో ముఖ్యఅతిథి నాగిరెడ్డి తదితరులు

బాధితుడికి సాయం

గుడివాడ టౌన్: స్థానిక పెద ఎరికపాడులోని కార్యాలయంలో ఆదివారం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతుల కాంతారావుకు శుభంకర మానవ మహోదయ క్షేత్రం వ్యవస్థాపకుడు రామిశెట్టి మురళి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీమ్, ముత్యాల రాంబాబు, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పమిడిముక్కల: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ రైతులకు సూచించారు. చోరగుడి ఆర్బీకేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఓ గణేష్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ మర్రి మల్లికార్జునరావు, ఎంపీటీసీ మర్రి దుర్గారావు, ఆర్బీకే ఛైర్మన్ బాసు రమేష్, పార్టీ నాయకులు మర్రి బాబూరావు, రైతులు పాల్గొన్నారు.

పాండురంగస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

మచిలీపట్నంటౌన్: చిలకలపూడి పాండురంగస్వామి ఉత్సవాలు ఆదివారం ఐదో రోజుకు చేరాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం రుక్మిణి అమ్మవారికి కుంకుమ పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. రాత్రికి ఆలయ ప్రాంగణంలో సహస్ర దీపారాధన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోలాటం, పండరీ భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు టేకి నరసింహం పర్యవేక్షించారు. సోమవారం కార్తిక పౌర్ణమి పుణ్యస్నానాలు ఉండటంతో ఆదివారం రాత్రికే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజామున మంగినపూడి బీచ్ వద్ద సముద్రస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు విచ్చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కార్తిక మాసంలో సోమవారమే పౌర్ణమి రావటంతో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.



ఆలయానికి విచ్చేస్తున్న భక్తులు



రావిచెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

గూడూరు: మచిలీపట్నంలోని టౌన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టీం సెలక్షన్‌లో మండలంలోని కప్పలదొడ్డి చిన్న బి.శివ నాగ ప్రభు సత్తా చాటాడు. ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు ఎంపికలో విశేష ప్రతిభను కనబరిచిన ప్రభును రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రభు పాల్గొంటాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభువుకు ప్రముఖులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు అభినందనలు తెలిపారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

గూడూరు:మండలంలోని పోసినవారిపాలెం, ముక్కొల్లు గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ యాత్ర గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో సుబ్బారావు నోడల్ అధికారిగా వ్యవహరించిన గ్రామసభలో అడిషనల్ డీపీఎం .కె. నాగమల్లేశ్వరి ప్రకృతి వ్యవసాయం వలన ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఏవో శివప్రసాద్, మాస్టర్ ట్రైనర్ స్వామి బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో జ్వాలా తోరణం

గుడివాడ టౌన్: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న భీమేశ్వరస్వామి దేవస్థానంలో జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వేద మంత్రోచ్చరణల మధ్య దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. కార్తిక పౌర్ణమినాడు భగవంతుడు మూడుసార్లు అటు ఇటు తిరుగుతారని తెలిపారు. ఆ సమయంలో దీపారాధన చేయడం వలన ఆ వెలుగులో భక్తులు సైతం స్వామివారితో కలిసి పయనించినట్లు అవుతుందన్నారు. తద్వారా గ్రహ దోషణ, నవగ్రహ పీడ తొలగిపోతాయని, నరక ప్రవేశం తప్పించబడుతుందని భక్తులు నమ్ముతారని ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు.



దీపారాధన చేస్తున్న భక్తులు

ఘనంగా పవిత్రోత్సవ పూజలు

గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురం పాటి మీద వేంచేసియున్న శ్రీ భూనీలా సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం దేవస్థాన పవిత్రోత్సవ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కార్తిక మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు. ఈనెల 24 నుంచి 27 వరకు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ఈరోజు శ్రీరంగం నుంచి తెప్పించిన పవిత్రాలను ఆలయ ప్రదక్షిణచేసి పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి అలంకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు వేదాంతం అప్పలాచార్యులు, తిరుమల తిరుపతి దేవస్థాన వేదపాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.



పవిత్రాల ప్రదక్షిణ చేస్తున్న వేదపండితులు

సేవా కార్యక్రమాలను విస్తృత పర్చాలి

పామర్రు: మానవత సేవాసంస్థ కార్యక్రమాలను విస్తృతపర్చి మరింత మెరుగైనసేవలను అందించాలని మానవత సంస్థ కన్వీనర్ నూతలపాటి త్రివిక్రమరావు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో సంస్థ సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో శాంతి రథం, ప్రస్తుతం ఉన్న రెండు ఫ్రీజర్ బ్యాక్సులతో పాటు మరొక బాక్స్‌ను దాతల సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు. పామర్రు శ్మశాన వాటిక వారణాసిలో పరిశుభ్రతపై ఆకస్మికంగా తనిఖీలను చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. విద్యార్థుల్లో మంచి నడవడిక, పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మానవత జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, రీజియన్ ఛైర్మన్ పీఎంఎస్‌ప్రసాద్, పామర్రు కార్యదర్శి పామర్తి వెంకట నారాయణ, ప్రతినిధులు సోమవరపు రామారావు, తుంగల వేణు ప్రసాద్, వినాయకరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మానవత సంస్థ కన్వీనర్ ఎన్.త్రివిక్రమరావు

అన్ని రంగాల్లో రాణించాలి

కై కలూరు: వెలమ సంఘీయులు అన్ని రంగాల్లో రాణించాలని కై కలూరు మాజీ ఎంపీపీ నర్సిపల్లి అప్పారావు అన్నారు. స్థానిక సీఎన్నార్ గార్డెన్‌లో వెలమ 11వ వార్షిక కార్తిక వన సమారాధన ఆదివారం జరిగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి దాదాపు 3 వేల మంది వన భోజనాలు చేశారు. ఉదయం గోపూజ, ఉసిరిచెట్టుకు పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి భరత నాట్యం అందరినీ ఆకట్టుకుంది. పలువురు సంఘీయులు మాట్లాడుతూ వెలమ సోదరులు అన్ని సామాజిక వర్గీయులతో ఐకమత్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. డాక్టర్ ఘంటా సత్యనారాయణ, ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, విజయవాడకు చెందిన డాక్టర్ సురేష్ దంపతులు, పీడీ ఎస్‌డీవీ సత్యనారాయణ (ధనుంజయ), నియోజకవర్గంలోని వెలమ సామాజికవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భైరవపట్నంలో కార్తిక వన సమారాధన

మండవల్లి: మండలంలోని భైరవపట్నం రామకృష్ణ మందిరంలో ఆదివారం జరిగిన కార్తిక వన సమారాధనలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆధ్యాత్మిక చింతనతో నిర్వహించే అన్నసమారాధనలు ఎంతో శుభ సూచకమన్నారు. సర్పంచ్ రాధానాగేంద్ర, వల్లూరి ఆదినారాయణ, బోయి న నాగరాజు, పోలుకొండ గోపి, నాగనబోయిన పవన్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ తదితరులు



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ నర్సిపల్లి అప్పారావు

నేడు కార్తికపౌర్ణమి స్నానాలు

కోడూరు: హంసలదీవి సాగరతీరం పర్యాటకులతో కళకళలాడింది. కార్తిమాసంతో పాటు ఆదివారం సెలవు కావడంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన యాత్రికులు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చి సరదాగా గడిపారు. వేకువజాము నుంచి సాయంత్రం వరకు భక్తులు తాకిడి అధికగా కనిపించింది. మహిళలు తీరంలోనే ఇసుకతో సైకత శివలింగాలు తయారు చేసి, వాటి ముందు కార్తిక దీపాలు వెలిగించి భక్తిభావం చాటుకున్నారు. సముద్రుడికి పసుపు, కుంకుమను తర్పణలుగా వదిలారు. యువకులు బీచ్ కబడ్డీ, వాలీబాల్ ఆటలతో సందడి చేశారు. పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు ఏవిధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టారు. పర్యాటకులు సూచనలిస్తూ జాగ్రత్తలు చేపట్టారు. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం సాగతీరంలో జరిగే కార్తీకస్నానాలు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తీరంలో భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. 100 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు అవనిగడ్డ సీఐ ఎల్.రమేష్ తెలిపారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



సాగరతీరంలో పర్యాటకుల కోలాహలం



పర్యాటకులకు సూచనలిస్తున్న మెరైన్ పోలీసులు